***RELEASED FROM***

***CPI state office***

Dasari Nagabhushanarao Bhavan,
Hanumanpet, Vijayawada -3.
☎ 0866 - 2570500.
E-mail: ap@communistparty.in

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :**

**విజయవాడ,**
**తేదీ : 7 ఫిబ్రవరి, 2019.**

## సిపిఎస్ రద్దు కోసం ఆందోళన చేస్తున్న ఫ్యాప్టో నాయకుల అరెస్టుకు ఖండన

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో నేడు ఆందోళన నిర్వహిస్తున్న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకుల సహా వందలాది మంది ఉద్యోగులను అరెస్టు చేయడాన్ని పది వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

ఎన్నికల సమయంలో ప్రజలను ప్రలోభపెట్టడానికి పోటీలు పడి వరాలు కురిపిస్తున్న మోడీ, చంద్రబాబు ప్రభుత్వాలు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని దీర్ఘ కాలంగా ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈ రోజు ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఛలో అసెంబ్లీ కార్యక్రమంపై నిర్బంధం ప్రయోగించి మాజీ ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు, ఫ్యాప్టో ఛైర్మన్ పి.బాబురెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.హృదయరాజు, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు సాబ్జీ, ఎపిటిఎఫ్ నాయకులు పాండురంగ వరప్రసాద్, రఘురామరెడ్డి, ఎస్‌టియు నాయకులు జోసెఫ్ సుధీర్‌బాబు, జి.నాగేశ్వరరావు, టిటిఎఫ్ నాయకులు కృష్ణయ్య, బిటిఎ నాయకులు శరత్ చంద్ర, సిపిఎస్ ఉద్యోగుల సంఘం నాయకులు జి.ప్రతాప్, సి.ఎం.దాసులతోపాటు 1000 మందిని పైగా అరెస్టు చేశారు. 1,86,000 మంది ఉద్యోగుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టేసిన సిపిఎస్‌పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం. ఇకనైనా ఉపాధ్యాయుల, ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

అరెస్టైన ఉపాధ్యాయులను, ఉద్యోగులను సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పి.మధు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.వి.కృష్ణ విజయవాడ వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లలో కలిసి పరామర్శించారు.

| | | |
|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(పెనుమల్లి మధు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |